మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 215
పేజీలు : 3

గురువారం
05.03.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



డిజిటల్ మీడియా మిత్రులకు ఆహ్వానం

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన
డిజిటల్ మీడియా ఇతిక్స్ కోడ్ 2021
అమలు కోసం, మన ఆత్మ గౌరవం కోసం,
జర్నలిస్టులుగా గుర్తింపు కోసం,
ఖమ్మం గడ్డ నుండి ఉద్యమానికి కార్యాచరణ చేద్దాం

సమిష్టిగా చర్చించి
కార్యక్రమం రూపొందిద్దాం

ఇట్లు
టీ-మీడియా కుటుంబం
తెలుగు డిజిటల్
సెల్ : 8919710365


## చర్చలు లేవు...
# యుద్ధాన్ని కొనసాగిస్తాం







### వారిని చంపేస్తామని ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్

### అమెరికావైపు తేల్చుకోవాలని హితవు

**టి మీడియా,మార్చి 4,ఢిల్లీ బ్యూరో:** ఇజ్రాయెల్?, అమెరికా యుద్ధం తీవ్రమవుతున్న తరుణంలో ఇరాన్? దివంగత సుప్రీం అయతొల్లా ఖమేనీ సన్నిహితుడు మహ్మద్? మొఖ్బర్? కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో చర్చలకు దిగివచ్చే ఉద్దేశం తమకు లేదని తేల్చిచెప్పారు. వీలైనంత కాలం యుద్ధాన్ని కొనసాగిస్తామని ఇరాన్? స్టేట్? అధికారిక టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు.

**వారిని చంపేస్తామని ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్**

అటు అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులకు మద్దతుగా ఏమైనా మాట్లాడినా, చేసినా కఠినంగా శిక్షిస్తామని ఇరాన్ జ్యుడిషియరి చీఫ్ ఘోలామ్ హుస్సేన్ మొహసేనీ ఎజెహీ హెచ్చరించారు. ఇరాన్ స్టేట్ టీవీకి ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన ఇరాన్ శత్రువులకు ఏ విధంగా సహకరించినా మరణశిక్ష విధించే అవకాశాలు ఉంటాయన్నారు. అమెరికా, ఇజ్రాయెల్‌కు సహకరించిన ప్రతిఒక్కరూ ఇరాన్‌కు శత్రువుగానే భావిస్తున్నట్లు ప్రకటించారు. యుద్ధం సమయంలో వారు శత్రువుల వైపు ఉంటారో లేక ఇస్లామిక్ విధానాల వైపు తేల్చుకోవాలని ఘోలామ్ హుస్సేన్ స్పష్టం చేశారు.మరోవైపు పశ్చిమాసియాలోని అమెరికా సైనిక, వైమానిక స్థావరాలే లక్ష్యంగా 17 విడత దాడులు చేపట్టినట్లు ఇరాన్ వెల్లడించింది. మూడు కీలకమైన ఆపరేషన్లు చేపట్టి వందలాది డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించింది. కువైట్, ఖతార్, ఇరాక్‌లోని అగ్రరాజ్యానికి చెందిన సైనిక స్థావరాలపై 230డ్రోన్లతో దాడులు చేసినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్ తెలిపింది. హోర్ముజ్ జలసంధి పూర్తిగా తమ ఆధీనంలో ఉన్నట్లు వెల్లడించింది. ఇజ్రాయెల్ లక్ష్యంగా 40క్షిపణులు ప్రయోగించినట్లు పేర్కొంది. గల్ఫ్ దేశాల్లో ఇప్పటివరకు 8 మంది మృతిచెందారు.

**ఖమేనీ వారసుడి వార్తలను ఖండించిన ఇరాన్**

ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ వారసుడిగా ఆయన కుమారుడు ముజ్తబా ఖమేనీ (56) నియమితులయ్యారని వస్తున్న వార్తలను ఆ దేశం ఖండించింది. ఈ అవాస్తవాలను ఇజ్రాయెల్? మీడియా ప్రచారం చేస్తుందని ముంబయిలోని ఇరాన్? కాన్సులేట్ జనరల్? వెల్లడించింది. ప్రస్తుతం ప్రచారం అవుతున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని, ఇది అధికారిక సమాచారం కాదని ఎక్స్?లో పోస్ట్ చేసింది.ముజ్తబా ఖమేనీ వారసుడంటూ ఇజ్రాయెల్ మీడియా వార్తలుఅంతకుముందు ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ వారసుడిగా ఆయన కుమారుడు ముజ్తబా ఖమేనీ (56) నియమితులయ్యారని ప్రచారం జరిగింది. ఖమేనీ మరణంతో ఆయన కుమారుడు తదుపరి సుప్రీం లీడర్‌గా నియామకమయ్యారని వార్తలు వచ్చాయి. 88 మంది మత గురువులతో కూడిన 'అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్' మండలి ముజ్తబా ఖమేనీను సుప్రీం లీడర్‌గా ఎన్నుకుందని ఇజ్రాయెల్? మీడియా పేర్కొంది. ఖమేనీ మరణం తర్వాత గత కొన్ని రోజులుగా రహస్యంగా జరిగిన చర్చల అనంతరం, ముజ్తబా ఖమేనీని అత్యున్నత నేతగా ఎన్నుకున్నట్లు రాసింది.కాగా, ఫిబ్రవరి 28న అమెరికా- ఇజ్రాయెల్ బలగాలు పక్కా ప్రణాళికతో జరిపిన సంయుక్త దాడిలో సుప్రీం ఖమేనీతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, సలహాదారులు మరణించారు. అయితే ముజ్తబా ఈ దాడి నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. అనంతరం సుప్రీం లీడర్ మరణంపై తీవ్రంగా స్పందించిన ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. గల్ఫ్ దేశాలైన కువైట్, బహ్రెయిన్, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అమెరికా, ఇజ్రాయెల్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులను ప్రయోగిస్తోంది.ఇరాన్?లోని మషాద్? నగరంలోని ఇమాన్ ఖోమేనీ ప్రార్థనా స్థలంలో అంత్యక్రియలను చేయనున్నట్లు అధికారులు స్థానిక మీడియాకు తెలిపారు. స్థానిక కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 10 గంటలకు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ అంత్యక్రియల ఊరేగింపు తేదీ, సమయాన్ని నిర్ణయించిన తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. ఖమేనీ తండ్రి సమాధి వద్దే ఖననం చేయనున్నట్లుగా తెలుస్తోంది.

## మిర్చి రేటు ధమాల్

3లో..

ఇంద్రకీలాద్రిపై ...

## మహాకుంభాభిషేకం

2లో..

# పది ప్లాస్టిక్ కుర్చీలు కొన్నందుకు రూ.2 లక్షల బిల్లు

- విచ్చల విడిగా జీహెచ్ఎంసీ నిధులు స్వాహా



**టీ మీడియా ,మార్చి 4, హైదరాబాద్ :** రోజుకు రూ.2 వేలు చెల్లిస్తే వీధుల్లో తిరుగుతూ ప్రచారం చేసేందుకు ఆటో అద్దెకు లభిస్తుంది. దీనికోసం అధికారులు రూ.లక్ష బిల్లు పెట్టారు. దీనితో పాటు చెట్లకు సున్నం వేసినందుకు రూ.30 లక్షలు, దినపత్రికలకు రూ.8 లక్షలు, పది ప్లాస్టిక్? కుర్చీలు కొనుగోలు చేసేందుకు రూ. 2 లక్షలు అంటూ బిల్లులు సిద్ధం చేశారు. కేవలం ఏడాదిన్నర కాలంలోనే సుమారు 2 వేల పనులకు రూ. 122 కోట్ల బిల్లులను రూపొందించారు. దీనికోసం నిధులు మంజూరు చేయాలని మున్సిపాలిటీ అధికారులు జీహెచ్?ఎంసీకి లేఖ రాసి పంపారు.

**ఇష్టారీతిన ఖర్చు**

నగర శివారులోని 27 పట్టణ స్థానిక సంస్థలు బల్దియాలో విలీనమయ్యాయి. నేడు వాటి బ్యాంకు ఖాతాలు జీహెచ్?ఎంసీ ఆధీనంలోనికి వచ్చాయి. జీహెచ్?ఎంసీ కమిషనర్? అనుమతితోనే ఈ ఖర్చులను చేయాల్సిఉంటుంది. దీనికోసం సుమారు 2 వేల పనులకు సంబంధించిన వివరాలను బడంగ్?పేట కార్పొరేషన్? అధికారులు జీహెచ్?ఎంసీకి పంపారు. జీహెచ్?ఎంసీ పరిధిలో అయితే రూ. లక్షలోపు అత్యవసర పనులను నామినేషన్? పద్ధతిలో చేపడతారు.


## శ్రీలంక తీరంలో...
# ఇరాన్ యుద్ధనౌకపై దాడి

- 100 మందికి పైగా గల్లంతు



**టి మీడియా,మార్చి 4,ఢిల్లీ బ్యూరో :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక తీరంలో ఇరాన్‌కు చెందిన యుద్ధనౌక ఐరిస్ డెనాపై దాడి జరిగింది. ఈ ఘటనలో 101 మంది గల్లంతు కాగా, 72 మంది గాయపడ్డారని మీడియా వర్గాలు వెల్లడించాయి. బ్రెజిల్, సౌతాఫ్రికాలోని ఇతర పోర్టులకు వెళ్లి వస్తున్న ఐరిస్ డెనా, గత నెల 17న విశాఖలో జరిగిన ఐఎఫ్ఆర్‌లో పాల్గొంది. అనంతరం ఇరాన్‌కు తిరుగు ప్రయాణమైంది. ఈ క్రమంలోనే శ్రీలంకలోని గాలే మీదుగా వెళ్తున్న సమయంలో యుద్ధ నౌకపై దాడి జరిగినట్లు తెలుస్తోంది. ఐరిస్ డెనాకు రక్షణగా ఐరిస్ మక్రాన్, మరో రక్షణనౌక కూడా ఉన్నట్లు సమాచారం. 32 మందిని కాపాడి ఆస్పత్రికి తరలించినట్లు శ్రీలంక నేవీ పేర్కొంది. ప్రమాద సమయంలో ఐరిస్ డెనా యుద్ధనౌకలో 180 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.గాలె తీరానికి 40 నాటికల్ మైళ్ల దూరంలో 'ఐఆర్ఐఎస్ దేనా' అనే ఇరాన్ యుద్ధ నౌక ప్రమాదంలో ఉన్నట్లు శ్రీలంక నౌకాదళానికి సమాచారం వచ్చింది. వెంటనే సహాయక చర్యల కోసం నౌకలు, ఎయిర్‌ఫోర్స్ విమానాలను పంపించాం. ఈ నౌకలో 180 మంది ఉన్నట్లు తెలుస్తోంది. వారిలో దాదాపు 30 మందికి పైగా రక్షించాం" అని విదేశాంగ మంత్రి విజిత హెరాత్ పార్లమెంటులో చెప్పారు.తమ దేశ దక్షిణ తీరంలో మునిగిపోతున్న ఓ ఇరాన్ యుద్ధ నౌక నుంచి 32 మందిని రక్షించి, ఆసుపత్రిలో చేర్చినట్లు శ్రీలంకకు చెందిన ఓ ఉన్నతాధికారి చెప్పారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని, ఏడుగురికి అత్యవసర చికిత్స అందిస్తున్నామని వివరించారు. ఇంకా కొన్ని ఇరాన్? నావికుల మృతదేహాలు వెలికితీసినట్లు తెలిపారు. మిగతా వారికోసం గాలిస్తున్నట్లు చెప్పారు.ఇజ్రాయెల్, అమెరికా దాడులు అటు ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియా అట్టుడుకున్న వేళ ఈ ఘటన ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, నౌక ఎలా దెబ్బతింది? సిబ్బంది ఎలా గాయపడ్డారు? అనే వివరాలు మాత్రం తెలియరాలేదు. కానీ, ఈ నౌకపై జలాంతర్గామి దాడి జరిగిందని, 100 మందికిపైగా గల్లంతయ్యారని, 78 మంది గాయపడ్డారని అంతర్జాతీయ కథనాలు చెబుతున్నాయి. ఇరాన్ కొత్త యుద్ధ నౌకల్లో ఒకటైన 'ఐఆర్ఐఎస్ దేనా' ప్రస్తుతం అమెరికా ఆంక్షల జాబితాలో ఉంది.

## దంతాల్లో చిప్ పెట్టి..
## ట్రాఫిక్ ట్రాక్ చేసి
# ఖమేనీ హత్యకు ఏడాదిగా నిఘా వర్గాల పక్కా ప్లాన్



**టీ మీడియా ,మార్చి 4, టెహ్రాన్ :** ఒక దేశ అధ్యక్షుడు ఎక్కడ ఉన్నాడు, అతను ఎక్కడికి వెళుతున్నాడు, ఏం చేస్తున్నాడు, అతని వెంట ఎవరున్నారు? అన్న వివరాలు తెలుసుకోవడం అంత సులభం కాదు. అదీ కూడా యుద్ధ సమయంలో, ప్రాణాలకు ఆపాయం ఉందన్న హెచ్చరికలు ఉన్నప్పుడు మరింత కష్టం. అయితే ఇరాన్ సుప్రీం లీడర్ అయాతొల్లా ఖమేనీని హతమార్చేందుకు ఈ లక్ష్యాన్ని చాలా సులభంగా నిర్వహించి వంద శాతం విజయం సాధించాయి అమెరికా-ఇజ్రాయెల్ నిఘా వర్గాలు సీఐఏ, మొస్సాద్‌లు. వాటిని అంతే కచ్చితంగా అమలు చేశాయి వాటి వైమానిక దళాలు. అయితే ఖమేనీని హతమార్చడం అన్న ఆపరేషన్ వెనుక ఏండ్ల తరబడి నిఘా వర్గాలు చేసిన కృషి ఉంది. ఈ నిఘా నిన్నో మొన్నో ప్రారంభం కాలేదు. సంవత్సరాల నుంచి ఎంతో ఓపికగా కాచుకుని ఎట్టకేలకు 86 ఏండ్ల ఖమేనీపై దాడి చేసి చంపేశారు. ఖమేనీ హత్యకు సంబంధించి ఇప్పటికే పలు సిద్ధాంతాలు ప్రచారంతో ఉన్నాయి.అందులో డెంటల్ చిప్ విధానం ఒకటి. ఇందులో దంత ట్రాకింగ్ పరికరాలు అమర్చడం నుంచి ఖమేనీ సన్నిహితులకు సంబంధించిన పుట్టు మచ్చలు సేకరించినట్టు సమాచారం. ట్రాఫిక్ కెమెరాలు, యాప్‌లు, చానళ్లు హ్యాకింగ్ చేయడం మరో విధానం. ముందుగా దంతాలను ఎలా ట్రాక్ చేసారో పరిశీలిస్తే.. ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ తమ డాక్టర్లు, దంత వైద్యులను ఎప్పటి నుంచో ఇరాన్‌లో మోహరించింది. ముఖ్యంగా మిలిటరీ వారు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో వీరు తమ క్లినిక్‌లను తెరిచే వారు. వారు తమ దగ్గరకు వచ్చే ఇరాన్ మిలిటరీ అధికారులకు దంత చికిత్స సమయంలో ఇంప్లాంట్‌లలో రహస్యంగా చిప్‌లు కూడా పెట్టి అమర్చేవారు. అలాగే పలు చోట్ల వైద్య శిబిరాలు నిర్వహిస్తూ దంతాల్లో రంధ్రాలు, ఖాళీల పూడ్చివేత పేరుతో ట్రాకింగ్ పరికరాలను అమర్చేవారు. అదే విధంగా గ్యాస్ట్రో డాక్టర్ల ద్వారా అధికారులు, ముఖ్య నేతల ఆపరేషన్ల సమయంలో కడుపులో ఇలాంటి పరికరాలే అమర్చే వారు. దీని కారణంగానే ఖమేనీ, అతని కుటుంబం ఆచూకీని వీరు కచ్చితంగా కనుగొన్నారు. అయితే ఈ వాదనను ఎవరూ అధికారికంగా నిర్ధారించ లేదు. అలాగే కోటి మందికి పైగా వినియోగించే ఇరాన్ ప్రార్థన సమయ బడేసాబ్ యాప్‌ను కూడా ఇజ్రాయెల్ నిఘా వర్గాలు హ్యాక్ చేశాయి. అలాగే పలు వెబ్‌సైట్లను, యాప్‌లను హ్యాక్ చేశాయి.

**ట్రాఫిక్ కెమెరాల హ్యాకింగ్**

ఇరాన్‌లో ఏం జరుగుతున్నదో తెలుసుకునేందుకు ఎన్నో ఏండ్ల క్రితమే ట్రాఫిక్ కెమెరాలను అమెరికా, ఇజ్రాయెల్ నిఘా సంస్థలు హ్యాక్ చేశాయన్న ప్రచారం జరుగుతున్నది. దాని ప్రకారం.. ముఖ్యంగా రాజధాని టెహ్రాన్‌లోని అన్ని ట్రాఫిక్ కెమెరాలు ఈ నిఘా వ్యవస్థల ఆధీనంలోకి వచ్చేశాయి. దీంతో ఖమేనీ ఏ క్షణంలో ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎంతసేపు ఉంటారు లాంటి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకునే వారు. ముఖ్యంగా ఖమేనీ కదలికలు ఎక్కువగా ఉండే పాశ్చర్ వీధిపై వీరు నిరంతరం నిఘా ఉంచేవారు. నిజ కాల సమయంలో ట్రాఫిక్ డాటాను ట్రాకింగ్ చేయడం వల్ల శనివారం ఉదయం ఖమేనీ తన కార్యాలయానికి ఏ సమయంలో వస్తారు, ఆయనతో పాటు ఎవరు ఉంటారు అన్న విషయాన్ని మొస్సాద్, సీఐఏ వర్గాలు ముందే పసిగట్టేశాయని రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది. ఖమేనీ బాడీగార్డులు తమ వ్యక్తిగత వాహనాలు ఎక్కడ పార్క్ చేస్తున్నారు? వారు ఎక్కడ భోజనం చేస్తున్నారు లాంటి వివరాలు కూడా నిఘా సిబ్బంది లైవ్‌లో తెలుసుకునే వారని తెలిపింది. పాశ్చర్ వీధి సమీపంలో దాదాపు డజన్ మొబైల్ ఫోన్ టవర్లలోని ఒకే ఒక టవర్ భాగాన్ని ఇజ్రాయెల్ ధ్వంసం చేయగలిగిందని, కాల్ చేసినప్పుడు ఫోన్లు బిజీగా అనిపించేలా చేసి ఖమేనీ రక్షణ విభాగాలు హెచ్చరికలు అందుకోకుండా చేసిందని ఒక నివేదిక వెల్లడించింది.

# బాచుపల్లి అగ్నిప్రమాదం

-ఘటనాస్థలాన్ని పరిశీలించిన రాజేందర్



**టీ మీడియా ,మార్చి 4, హైదరాబాద్:** బాచుపల్లిలో జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ బాధితులతో మాట్లాడి సంఘటనకు గల కారణాలను తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈటల మాట్లాడుతూ.. ప్రగతి నగర్, బాచుపల్లి రోడ్డులో పల్నాడు, నరసరావు పేట, గుంటూరు నుండి 20 ఏళ్ల క్రితం బతుకుతెరువు కోసం వచ్చి ఫర్నిచర్ అమ్ముకుంటున్నారు.ఇక్కడే షాపు నడుపుతూ, నివాసం ఉంటున్నారని తెలిపారు. కరెంటు లైన్ తెగిపడి అగ్ని ప్రమాదం జరగడంతో 20 ఏళ్ల నుండి సంపాదించుకున్న సర్వం కళ్ళముందే కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన హృదయవిదారకంగా ఉందన్న ఆయన చిరు వ్యాపారులు కట్టుబట్టలతో మిగిలిపోయారని తెలిపారు. మానవతా కోణంలో ప్రభుత్వం స్పందించాలని కోరారు. కలెక్టర్ తో మాట్లాడి తన వంతు సాయం చేస్తామని ఈటల మళ్ళీ వ్యాపారం చేసుకోవడానికి కావలసిన శక్తి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.హైదరాబాద్ నగరంలో చాలా చోట్ల కరెంటు తీగలు వేలాడబడుతున్నాయని ఆరోపించారు. బిల్డింగ్ మీద నిలబడితే చేతికి అందేలా ఉన్నాయని, చాలా మంది పెద్దలు, పిల్లలు కరెంట్ షాక్ ప్రమాదాలు వల్ల చనిపోతున్నారని పేర్కొన్నారు. అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ కేవలం మాటలకే పరిమితం అవుతుందని ఆరోపించారు. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కూడా సరైన భద్రత లేదని మండిపడిన ఈటల రాజేందర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంపుతారేమోనని అనుమానం

- బాల్క సుమన్



**టీ మీడియా ,మార్చి 4, మంచిర్యాల** : మంచిర్యాల జిల్లా కలెక్టర్, డీసీపీ, సీఐ, ఎస్సైలు సహా రెవెన్యూ అధికారులు మంత్రి వివేక్ వెంకటస్వామి విశాఖ కంపెనీ ఉద్యోగులుగా మారిపోయారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను ఇప్పటికైనా పాటించి క్యాతన్?పల్లి మున్సిపల్ ఛైర్మన్, వైస్? ఛైర్మన్ ఎన్నికను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. జైలులో తనని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, జైలు నుంచి బయటకు రాకుండా అనేక కుట్రలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనని వేధించిన మంత్రి వివేక్‌ను ప్రేమిస్తూనే ఉంటానని, వివేక్ తనని చంపుతారేమోనని అనుమానంగా ఉందని వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా జైలులో 14 రోజుల పాటు రిమాండ్‌లో ఉన్న ఆయన ఈరోజు ఉదయం విడుదల అయ్యారు.

**మున్సిపల్ ఛైర్మన్? ఎన్నిక జరిగే తరుణంలో**

గత నెలలో మున్సిపల్? ఫలితాల అనంతరం క్యాతన్?పల్లి మొత్తం 22 స్థానాలకు బీఆర్?ఎస్?, సీపీఐలు కలిసి 14 దక్కించుకోగా 7 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచింది. దీంతో మున్సిపల్ ఎన్నిక నిర్వహించే తరుణంలో జరిగిన ఘర్షణలో సుమన్?పై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. పలు రకాలుగా లాయర్లు బెయిల్? కోసం ప్రయత్నించగా ఈరోజు సుమన్ విడుదలయ్యారు. ఆయనతో పాటు బీఆర్?ఎస్? పార్టీకి చెందిన మరో ముగ్గురు నేతలు మూల రాజిరెడ్డి, దోమకొండ అనిల్, రామగిరి లక్ష్మణ్ కూడా బెయిల్‌పై విడులయ్యారు.

**బయటకు రాకుండా కుట్రలు**

ఈ సందర్భంలో మాజీ మంత్రి జోగు రామన్న బీఆర్?ఎస్? నేతలు భారీ సంఖ్యలో వచ్చు జైలు నుంచి విడుదలైన బాల్క సుమన్‌కు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. దీంతో జైలు పరిసరాల్లో పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో సంపూర్ణ ఆధిక్యత కలిగిన బీఆర్?ఎస్?కు పాలకవర్గం పగ్గాలు దక్కకుండా మంత్రి వివేక్ సూచనలకు అనుగుణంగా మంచిర్యాల జిల్లా అధికార యంత్రాంగం మొత్తం సహకరించిందని సుమన్ మండిపడ్డారు. తన చిన్నకుమారుడి జన్మదినం ఉన్నందున తనను జైలు నుంచి బయటకు రాకుండా వేర్వేరు కేసులను తెరపైకి తెచ్చి అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. హోలీ రోజు తన కుటుంబం కార్యకర్తలతో కలిసి గడపకుండా ఉండేందుకు కుట్రలు చేశారన్నారు. మా కౌన్సిలర్లను ప్రలోభ పెట్టి మున్సిపాలిటీని దక్కించుకోవాలని చూశారు. నేనుంటే అది సాధ్యం కాలేదని నన్ను జైల్లో పెట్టి క్యాతన్?పల్లి మున్సిపల్? ఛైర్మన్? పదవి వశపరచుకోవాలని మంత్రి వివేక్? వెంకటస్వామి చూశారు. అయినా కూడా మా కార్యకర్తలు బలంగా, మొండిగా నిలబడ్డారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్?లు ప్రజాతీర్పును గౌరవించి అర్థం చేసుకోవాలని కోరుతున్నా. రాజకీయాల్లో వివిధ పార్టీల్లో వ్యక్తులు ఉండటం సహజం. రాజకీయ వైరుధ్యాలుగానే చూడాలి తప్ప వ్యక్తిగతంగా చూడకూడదు. నేను ఎప్పుడు ఎవరితోనూ వ్యక్తిగత శత్రుత్వాలు పెట్టుకోలేదు. కానీ ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ ప్రతిపక్షంలో ఉన్న బీఆర్?ఎస్? పార్టీ నాయకులను శత్రువులుగా చూస్తున్నారు. నేను పదేళ్లలో ఒక్కరిని కూడా జైలుకు పంపలేదు" –బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్యే

**అధికారులు పైన వచ్చే ఆదేశాలను పాటించారు**

ఈ జిల్లాలోని అధికారులకు చట్టం, రాజ్యాంగం ఏమైనా తెలుసా? అని సుమన్ ధ్వజమెత్తారు. ప్రభుత్వాలు వస్తుంటాయ్ పోతుంటాయని అని అన్నారు. జైలులో తనకు చాలా ఇబ్బందులు ఎదురయ్యాయని చెప్పారు.

## అంగన్వాడీలో అన్నప్రాసన కార్యక్రమం



**టీ మీడియా, మార్చి 4, వనపర్తి బ్యూరో** : వనపర్తి జిల్లా కేంద్రంలోని 21వ వార్డులోని అంగన్వాడీ కేంద్రం ఎస్సి మొదటి సెంటర్ లో ఎన్హెచ్ఈడి –× నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డు కౌన్సిలర్ ధనలక్ష్మీ, ఐసిడిఎస్, సిడిపిఓ, సూపర్ వైజర్ , టీపేజ్ ఆర్ తల్లులు ఉఏఎల్ఎంఎస్సి ఎంఈడి కమిటి సభ్యులను ఆహ్వానించడం జరిగింది. ఇందులో భాగంగా అన్నప్రాసన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. 7 నెలల నుండి 3సంవత్సరాలోపు ఉన్న పిల్లలకు 2.5గ్రా అలమృతం ం 16 గుడ్లు ఇవ్వడం జరిగింది. తక్కువ బరువున్న పిల్లలకు బాలమ్మతంం, అన్నం, పప్పు, పాలు, గుడ్లు ఇవ్వడం జరిగింది. గర్భిణీగా ఉన్నప్పటి నుంచే బిడ్డకు మంచి పోషకాహరం సమకుర్చాలని తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు ఇవ్వాలని తెలిపారు. ప్రీ స్కూల్ పిల్లలకు ఆట, పాట, కథల రూపంలో విద్యను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హజరైన కౌన్సిలర్ ధనలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో 6 నెలలు నిండిన చిన్నారులకు 'అన్నప్రాసన' కార్యక్రమాన్ని ఒక సామాజిక వేడుకగా, సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు, బలవర్ధకమైన అనుబంధ ఆహారం (బాలామృతం వంటివి) అందించడం, పోషకాహార లోపాన్ని నివారించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఈ సందర్భంగా తల్లులకు అవగాహన కల్పించారు.

అంగన్వాడీలో అన్నప్రాసన అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్ల పర్యవేక్షణలో, వార్డు పెద్దలు, తల్లుల సమక్షంలో ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ గా మొదటి సారి పాల్గొనడంతో సంతోషం వ్యక్తం చేశారు. మొదటిసారి అంగన్వాడీ కార్యక్రమానికి విచ్చేసిన కౌన్సిలర్ ధనలక్ష్మిని అంగన్వాడీ టీచర్ లక్ష్మి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, సిడిపిఓ హాజీరా, సూపర్వైడర్, బాలేశ్వరి అంగన్వాడి టీచర్ లక్ష్మి, ఆయా శాంతమ్మ, వార్డు సభ్యులు. చిట్టెమ్మ, కాంతమ్మ , ఫీల్డ్ ఆఫీసర్ ఆకాష్, అర్పి వినాజ్యోతి, పద్మ, ఆశవర్కర్ నిర్మల తల్లుల పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కులు అందజేసిన కేటీఆర్



**టీ మీడియా ,మార్చి 4, హైదరాబాద్ :** హైదరాబాద్ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేయూత అందించారు. 16 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేశారు. దీనికి సంబంధించిన చెక్కులను బుధవారం నాడు లక్ష్మారెడ్డి నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డిని కేటీఆర్ అభినందించారు. బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు చెక్కులు అందజేయడం నిజంగా అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లారీని ఢీకొట్టిన కారు

- ఐదుగురు మృతి



**టీ మీడియా ,మార్చి 4, గంగవరం :** చిత్తూరు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. గంగవరం మండలం వైఎస్సార్ జంక్షన్ వద్ద జరిగిన ఘటనలో కారులోని ఐదుగురు అక్కడికక్కడే చనిపోయారు. మృతులను బెంగళూరుకు చెందిన మోహన్ దాస్ (71), నాగరాజరావు (61), కుసుమ (61), జయంతి (59), పూజ (33)గా గుర్తించారు. లారీని వెనక నుంచి కారు బలంగా ఢీకొట్టింది. వేగంగా లారీ కిందికి దూసుకెళ్లిన కారు అక్కడే చిక్కుకుపోయింది. చాలాసేపు శ్రమించి కారుని బయటికి లాగారు. బెంగళూరు రాజాజీ నగర్‌కు చెందిన కుటుంబం తిరుమల శ్రీవారి దర్శనానికి వస్తుండగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. చాలాసేపు శ్రమించి కారుని బయటికి లాగారు. ప్రమాదంపై బెంగళూరులోని బంధువులకు సమాచారం అందించారు.

**ప్రమాద ఘటనపై స్పందించిన మంత్రి మండిపల్లి**

చిత్తూరు జిల్లా, గంగవరం మండలం వైఎస్సార్ జంక్షన్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. ప్రమాద వార్తపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి ఘటనపై ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ప్రమాద కారణాలపై వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి హామీ ఇచ్చారు.

**ఆటోలు ఢీకొని ఏడుగురికి తీవ్ర గాయాలు**

మార్కాపురం జిల్లా దోర్నాల వద్ద మరో రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు బలంగా ఢీకొనడంతో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. చిన్న దోర్నాల నుంచి బొమ్మలాపురం వైపు వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోని బొమ్మలాపురం నుంచి దోర్నాలకు వస్తున్న మరో ఆటో ఢీకొంది. క్షతగాత్రులను దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

## ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి

- 10 మందికి గాయాలు



**టీ మీడియా ,మార్చి 4, సిరిసిల్ల :** వివరాల్లోకి వెళ్తే.. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్‌లో బుధవారం ఉదయం ఉపాధి పనుల్లో భాగంగా సర్వాయి కాలువ మరమ్మతు పనులను చేపట్టారు. దాదాపు 10 మంది కూలీలు అక్కడ పనిచేస్తుండగా చెట్టుపై ఉన్న తేనె టీగలు వారిపై దాడి చేశారు. తేనె టీగలు మీదకు రావడంతో భయపడిపోయిన కూలీలు అక్కడి నుంచి పరుగులు తీశారు. అప్పటికే వారిని తేనెటీగలు విపరీతంగా కుట్టాయి. ఇది గమనించిన తోటీ కూలీలు.. గాయపడిన వారిని కోనరావుపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. కానీ అక్కడ వైద్య సిబ్బంది అందుబాటులో లేరు. పైగా ప్రభుత్వ అంబులెన్స్ కూడా అందుబాటులో లేకపోవడం గమనార్హం. ఇక చేసేదేమీ లేక.. గాయపడిన వారిని ట్రాలీ ఆటోలో సిరిసిల్ల జిల్లా ఆస్పత్రికి తరలించారు. వారి వెంట సర్పంచ్ సింగం శ్రీహరి, ఉపసర్పంచ్ లంబ రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ వెళ్లారు. వారికి మెరుగైన వైద్యం అందిచేలా చూడాలని వైద్యులను కోరారు. కాగా, తేనేటీగల దాడిలో గాయపడిన వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. వారిలో పులి పాలవ్వ అనే వృద్ధురాలి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## సిసి రోడ్లపనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**టీ మీడియా, మార్చి 4, కొల్లాపూర్:** కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామం 5 వార్డులో నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన రామాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సహాయ సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి నూతన సిసి రోడ్ల పనులను ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## కోట్లు వెచ్చించి భవనాల నిర్మాణం

### వినియోగంలోకి తేవడంలో అధికారుల జాప్యం



**టీ మీడియా ,మార్చి 4, హైదరాబాద్ :** ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ సొంత భవనాల్లోకి మార్చాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. వేలల్లో, లక్షల్లో చెల్లిస్తున్న అద్దెలను ఆదా చేయడం అందులోని దీని ప్రధాన ఉద్దేశం. కానీ వనపర్తి జిల్లాలో కోట్లు వెచ్చించి ప్రారంభించిన భవనాలను మాత్రం ఇప్పటికీ వినియోగంలోకి తీసుకురాకుండా అధికారులు తీవ్రమైన కాలయాపన చేస్తున్నారు. సమీకృత కూరగాయలు, మాంసం మార్కెట్, ఉర్దూఘర్, షాదీ ఖానా, టౌన్ హాల్ లాంటివి గత బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలో పూర్తైనా అవి ఇప్పటికీ ఖాళీగా అలంకార ప్రాయంగా మాత్రమే మిగిలిపోతున్నాయి.

వనపర్తి జిల్లా కేంద్రంలోని సమీకృత కూరగాయలు, మాంసం మార్కెట్‌కు సంబంధించిన నిర్మాణం దాదాపు రెండున్నరేళ్లలో పూర్తైంది. ఇప్పటికీ సమీకృత మార్కెట్?ను వినియోగంలోకి తీసుకురాలేదు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ కలిపి అద్దెకు భారీ మొత్తంలో 81 దుకాణాల ఏర్పాటుకు సామర్థ్యం ఉంది. వాటికి అద్దెలు నిర్ణయించి టెండర్లు కూడా పిలిచారు. సుమారు 450 మంది పేర్లు నమోదు చేసుకున్నా, తీసుకోవడానికి మాత్రం ఎవరూ ముందుకు రావడం లేదు. విస్తీర్ణాన్ని బట్టి రూ. 3 వేల నుంచి నుంచి మొదలుకొని ఏడువేల వరకు అద్దెలు నిర్ణయించినా ఆ అద్దెలతో దుకాణాలు నడిపేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. అద్దెలు తగ్గించాలని ప్రభుత్వానికి నివేదించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటి చెబుతోంది.

కిరాయి ఎక్కువగా ఉండటంతో ప్రజలు వాటిని తీసుకోవడానికి ప్రజలు సుముఖంగా లేరు. కింద ఉండే షాపులకు 3 వేలు, పైన ఉండే దుకాణాలకు 2 వేలు, బాంక్వెట్ హాల్?కు ఒక రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు అద్దె ప్రాతిపదికన ఇవ్వాలని 5 నెలల క్రితమే తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాం. దీనిపై సరైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి గారు కూడా హామీ ఇచ్చారు" –శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలో పూర్తి చేసిన షాధీ ఖానా రూ. 2 కోట్ల 80 లక్షలు వెచ్చించి సకల సదుపాయాలతో నిర్మించారు. వినియోగంలోకి మాత్రం తీసుకురాలేదు. దీంతో షాదీ ఖానా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. తలుపులు, నల్లాలు, ఇతర నిర్మాణ సామాగ్రిని అగంతకులు ఎత్తుకెళ్తున్నారు. బయట ఫంక్షన్ హాళ్లలో వివాహాలు చేసుకోవాలంటే చిన్న హాలుకైనా వేలల్లో అద్దెలు చెల్లించాల్సి ఉంటుంది. నిరుపేదలు పెళ్లిళ్ల, ఇతర శుభకార్యాలు చేసుకోవడానికి వీలుగా ఆ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరుతున్నారు.

**తాళాలు వేసి అలంకార ప్రాయంగా**

వనపర్తి పట్టణం నడిబొడ్డున రూ. 5.75 కోట్లతో గతంలోనే టౌన్ హాల్ నిర్మాణం పూర్తైంది. వనపర్తి అంటేనే అనేక కళలకు, కళాకారులకు పెట్టిన పేరు. అలాంటి వాళ్ల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి, ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల నిర్వాహణకు వీలుగా పట్టణ ప్రజలకు అందుబాటులో ఓ భవన నిర్మాణం చేపట్టారు. ప్రారంభానికి నోచుకున్నా అది ఇప్పటికీ వినియోగంలోకి రాలేదు. అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి తాళాలు వేసి అలంకార ప్రాయంగా వదిలేశారు. తక్షణం వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. రోజురోజుకు విస్తరిస్తున్న వనపర్తి పట్టణంలో వాహనాల రద్దీని తగ్గించేందుకు బైపాస్ నిర్మాణం, ఐటీ పరిశ్రమల్ని ప్రోత్సహించి ఉద్యోగాలు కల్పించేందుకు ఐటీ పార్కు, పాలిటెక్నిక్ కళశాల భవనాల ఆధునీకరణ, నూతన భవనాల నిర్మాణం ఇలా చాలా పనులు గత ప్రభుత్వ హయాంలో మంజూరైనా ఇప్పటికీ పనులు మాత్రం ప్రారంభం కాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన భవనాలను వినియోగంలోకి తీసుకురోవాలని స్థానిక ప్రజలు కోరుతన్నారు. ఇప్పటికైనా ఆ దిశగా అడుగులు పడతాయా? లేదా అనేది వేచి చూడాల్సిందే.

ఇంద్రకీలాద్రిపై ...

## మహా కుంభాభిషేకం

- 6,7,8 తేదీల్లో



**టీ మీడియా ,మార్చి 4, విజయవాడ :** దుర్గగుడిలో 12 ఏళ్లకోకసారి ఘనంగా కుంభాభిషేకం నిర్వహిస్తుంటారు. మరో 2 రోజుల్లోనే ప్రారంభం కానుంది. ఆగమ శాస్త్రం ప్రకారం మార్చి 6,7,8 తేదీల్లో జరిగే పవిత్రమైన ప్రక్రియగా చెబుతుంటారు. వేడుకల్లో భాగంగా ఆలయ విమాన గోపురాలకు సంప్రోక్షణలు నిర్వహిస్తారు. ఆలయ తేజస్సు మరింత పెంపొందించడాకి పండితులు వేద మంత్ర సహిత ఆధ్యాత్మిక కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తారు. కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి 3 రోజులు ఇక్కడే ఉండి క్రతువును జరిపిస్తారు.

**2012 తర్వాత 2 ఏళ్లలోనే**

దుర్గగుడిలో 2012లో కుంభాభిషేకం జరిగింది. 2014లో ప్రధాన రాజగోపురం ప్రతిష్ఠ సందర్భంగా 2 ఏళ్ల వ్యవధిలోనే మళ్లీ కుంభాభిషేకం నిర్వహించారు. అక్కడి నుంచి 12 ఏళ్ల తర్వాత అనగా ప్రస్తుతం 2026లో కుంభాభిషేకం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

**యాగశాలలో 3 రోజులు ప్రత్యేక పూజలు**

ఆలయంలోని విగ్రహాలు, గోపురాలకు పునరుజ్జీవనం కల్పించడమే కుంభాభిషేకం ప్రధాన ఉద్దేశం. సకల నదులు, సముద్రాలు, తీర్థాల జలాలను సేకరిస్తారు. వాటిని తీసుకు వచ్చి ఆలయంలోని యాగశాలలో 3 రోజులు ప్రత్యేక పూజలు జరుపుతారు. ఆ తర్వాత వాటిని గోపురాలు, కలశాలకు అభిషేకం చేస్తారు.

**భక్తులకు ప్రవేశం ఉండదు**

లక్షలాదిమంది తరలి వస్తారంటూ సామాజిక మాధ్యమాల్లో చెబుతుండడంతో నిత్యం వందల మంది దేవస్థానం టోల్? ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు అడుగుతున్నారని అధికారులు చెబుతున్నారు. యాగశాల ప్రాంతంలోకి భక్తులు ఎవరినీ అనుమతించారని వెల్లడించారు. ఇది అంతర్గత కార్యక్రమం. అయితే అమ్మవారి దర్శనం చేసుకోవచ్చు అని అధికారులు వివరించారు.

**ఏ రోజు ఏం చేస్తారంటే**

ఈనెల 6వ తేదీన యాగశాలలో ఉదయం 8 నుంచి గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, పంచగవ్య ప్రాశనం, అఖండ దీపారాధన,అదే రోజు సాయంత్రం 4 నుంచి అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపన, మూలమంత్ర నామములు, హారతి, రాత్రి 7 మంత్ర పుష్పం,ఈనెల 7వ తేదీన ఉదయం 8 గంటల నుంచి పవిత్ర నదీ, సముద్ర జలాలతో అష్టోత్తర కలశస్థాపన, పూజ, పీఠ పూజలు, మధ్యాహ్నం 12 గంటలకు మూలమంత్ర హవనములు,సాయంత్రం 4 గంటల నుంచి మూలమంత్ర హవనములు, ప్రదోషకాల పీఠ పూజలు, హారతి, రాత్రి 7 గంటలకు మంత్ర పుష్పం

ఈనెల 8వ తేదీన ఉదయం 7 నుంచి మంటప పూజలు,మూలమంత్రహవనములు, ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి,ఉదయం 9.34 నిమిషాలకు మేష లగ్నంలో అమ్మవారి ప్రధాన ఆలయ ప్రాంగణంలో కుంభాభిషేక క్రతువు జరిపిస్తారు.


**భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తాం**

కుంభాభిషేకానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఎంత భక్తి భావంతో వస్తారో, అంతే పవిత్రంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. పిల్లలు, వృద్ధులకు కావల్సిన సదుపాయాలను కల్పిస్తామన్నారు. దసరా పండుగ సమయంలో రోజుకు లక్ష మంది వచ్చినప్పుడు ఎలాగైతే అన్ని సదుపాయాలు కల్పించామో, ఆ విధంగానే ఇప్పుడు కూడా రోజుకు 3 లక్షల మంది వచ్చినా ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం చూసుకుంటుందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఈ సారి కూడా కుంభాభిషేకాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.

## భాస్కర్ నాయక్ కు సన్మానం



**టిమీడియా,మార్చి4,ధర్మారం:**కరీంనగర్ కిసాన్ నగర్ 28వ డివిజన్ కార్పొరేటర్ భాస్కర్ నాయక్ బుధవారం ధర్మారం మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా స్థానిక నాయకులు, సర్పంచులు ఆయనను ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకున్న ఆయనకు గ్రామస్తులు,రాజకీయ నేతలు సాదర స్వాగతంపలికారు. కార్యక్రమంలో భాగంగా భాస్కర్ నాయక్ తొలుత భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగానివాళులర్పించారు. "గత 30 ఏళ్లుగాఆయనరాజకీయాల్లో చురుకుగా ఉంటూ, పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఆయన కష్టపడే తత్వం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులకు చేరాలనికోరుకుంటున్నాము"అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ.. తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలకు కాంగ్రెస్ పార్టీనాయకులకు, సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను ఏ పదవిలో ఉన్నా ప్రజలసేవకే అంకితమవుతానని,ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచులు మహేష్, కొమురయ్య,గొల్ల కృష్ణ, వాగ్య నాయక్,దూడ తిరుపతి,మాజీ ఎంపీటీసీ బద్ధంఅజయపాల్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుమార్ నాయక్,నాయకులు బెక్కం అంజయ్య,కుంటల నర్సయ్య, కెపి శేఖర్, బుట్టి సాగర్,బొల్లి స్వామి, ఆటో యూనియన్ అధ్యక్షులు మందపల్లి శివరాజ్ మరియు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆస్పత్రికి వెళ్లి పరామర్శించిన జిల్లెల



**టీ మీడియా, వనపర్తి ప్రతినిధి, బ్యూరో :** పెద్దమందడి మండలం అమ్మ పల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, పెద్దమందడి మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ కు గురై హైదరాబాద్ లోని సిటీ న్యూరో హాస్పటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి బుధవారం శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించారు. చిన్నారెడ్డి డాక్టర్లను అడిగి శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్య విషయాలను తెలుసుకుని అతనికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

అదే విధంగా వనపర్తి పట్టణం అనూస్ స్కూల్ యజమాని వెంగల్ రెడ్డి రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని సిటీ న్యూరో హాస్పటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వెంగల్ రెడ్డి ని పరామర్శించారు. చిన్నారెడ్డి డాక్టర్లతో మాట్లాడుతూ వెంగల్ రెడ్డి ఆరోగ్య విషయాలు తెలుసుకుని అతనికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

# పది ప్లాస్టిక్ కుర్చీలు కొన్నందుకు రూ.2 లక్షల బిల్లు

బడంగ్?పేట అధికారులు మాత్రం రూ. లక్ష నుంచి రూ.10 లక్షల పనులను కూడా టెండర్లు లేకుండానే చేపట్టారు. కాగితాలపై బిల్లులు రాసి, నేరుగా నిధులు చెల్లించే పద్ధతిలో పనులు చేపట్టడం మగనార్హం.

**నిధుల స్వాహా?**

వివిధ ఏజెన్సీల పేరుతో బడంగ్?పేట కార్పొరేషన్? అధికారులు సంవత్సర కాలంలో తాగునీటికి రూ. 20 లక్షలకు పైగా ఖర్చు చేసినట్లు బిల్లులు పెట్టారు. గత సంవత్సరం దసరా సమయంలో సరూర్?నగర్? స్టేడియంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు బడంగ్?పేట నుంచి 300 మంది మహిళలు హాజరయ్యారు. కాగా వీరిని తరలించేందుకు ఏకంగా రూ.5 లక్షలతో అద్దె బస్సులు తీసుకున్నామని బిల్లులు సమర్పించారు.దసరా రోజున 16 వాహనాల పూజకు రూ.లక్ష, తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని నిర్వహించినందుకు రూ.2 లక్షలు, స్థానికంగా బతుకమ్మ సంబరాల నిర్వహణకు రూ. 4 లక్షలు, తెలంగాణ వజ్రోత్సవాలు నిర్వహించినందుకు రూ.60 లక్షలు, స్వచ్ఛ సర్వేక్షన్? సర్వే ఏర్పాట్లకు రూ. 1.55 కోట్లు బిల్లులు పెట్టారు. వాహనాలకు జీపీఎస్?, స్పోర్ట్స్?మీట్?, మరుగుదొడ్లలో నల్లాలు, ఆఫీసులకు కంప్యూటర్లు, ప్రింటర్లు, కార్పొరేటర్లకు కప్పిన శాలువాలకు రూ. లక్ష, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల జిరాక్సుకు రూ.లక్ష, 100 రోజుల పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించేందుకు వాటిలో పాల్గొనే జేసీబీ, ట్రాక్టర్?కు రూ.5 లక్షలంటూ బిల్లులు పెట్టారు.

**జనాభా 1.34 కోట్లు**

పాత జీహెచ్?ఎంసీలో సముమారు కోటి మంది వరకూ జనాభా ఉండేవారు. అయితే ప్రస్తుత జీహెచ్?ఎంసీ పరిధి 1.34 కోట్ల మంది జనాభా ఉన్నారు. గతంలో జీహెచ్?ఎంసీ పరిధిలో 150 డివిజన్లు ఉండగా పునర్విభజనలో భాగంగా వీటి సంఖ్య 253కు పెరిగింది. పాత నగరంలో జనాభా అధికంగా ఉన్నందువల్ల డివిజన్ల సంఖ్య సుమారుగా రెట్టింపయినట్లుగా అధికారులు వివరిస్తున్నారు. గ్రేటర్? పరిధిలో విలీనమైన 27 పట్టణ స్థానిక పరిధిలోని జనాభా అంతంత మాత్రమే. పాత గ్రేటర్ పరిధితో పోలిస్తే ఆయా స్థానిక సంస్థలు రెట్టింపు విస్తీర్ణంలో ఉన్నాయి. జనాభా మాత్రం 30 లక్షలు పెరిగారు. వాటి పరిధిలో 47 డివిజన్లు ఏర్పడ్డాయి.గత సంవత్సరం డిసెంబరు 3న జీహెచ్?ఎంసీ 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 డివిజన్లతో అతిపెద్ద నగరపాలకు సంస్థగా ఆవిర్భవించింది. ప్రస్తుత జీహెచ్?ఎంసీని 70 లక్షల జనాభాతో కూడిన 6 జోన్లకు పరిమితం చేసి సగటున 35 లక్షల జనాభా ఉండేవిధంగా మల్కాజిగిరి, సైబరాబాద్ కార్పొరేషన్లను 3 జోన్లుగా ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.

**జీహెచ్ఎంసీ కార్పొరేషన్ :** శంషాబాద్, రాజేంద్రనగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్, గోల్కొండ, చార్మినార్?,మల్కాజిగిరి కార్పొరేషన్? (ఎంఎంసీ) : మల్కాజిగిరి, ఉప్పల్?, ఎల్బీనగర్,?.సైబరాబాద్? కార్పొరేషన్ (సీఎంసీ) : కూకట్?పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్?

## హోళి వేడుకల్లో మున్సిపల్ కౌన్సిలర్లు



**టీ మీడియా, మార్చి 4,కొల్లాపూర్:**కొల్లాపూర్ 11 వ వార్డు కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్ కొల్లాపూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు, తన అనుచరులు, మహిళలు మరియు అభిమాన యువత తో కలిసి కొల్లాపూర్ 11 వ వార్డు మరియు పట్టణ కూడలి వీధుల్లో హోళి సంబరాల్లో పాల్గొన్నారు ప్రజల్లో నేను ఒక్కడినే ప్రజల ఆనందమే నా యొక్క అభిప్రాయం అన్నారు.

## మూడవ వార్డును మునిసిపాలిటీ సిబ్బంది పట్టించుకోరా



**టీ మీడియా , మార్చి 4,కొల్లాపూర్:**చుక్కయపల్లి గ్రామ మూడో వార్డుకు సంబంధించి గొల్ల చిన్నయ్య ఇంటి దగ్గర నుంచి ఎనుముల గొల్ల శేషమ్మ ఇంటి దగ్గర వరకు ఉన్న డ్రైనేజ్ కాలువలో మురికి నీరు చేరుకొని, చెత్తాచెదారం పేరుకుని, దుర్వాసన వస్తుంటే కనీసం మున్సిపాలిటీ సిబ్బంది పట్టించుకునే దిశగా ప్రయత్నం చేయడం లేదని, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గ్రామ నివాసి డికే మాదిగ మునిసిపల్ కమిషనర్ గారికి మరియు నూతన చైర్పర్సన్, జ్యోతి రెడ్డి గారికి మున్సిపల్ సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. కేవలం కొల్లాపూర్ టౌన్ పరిధిలోనేనా మీకార్యక్రమాలు? మరి కొల్లాపూర్ మున్సిపల్ కు సంబంధించిన చుక్కయపల్లి గ్రామ సంగతి ఏంటి? అని డీకే మాదిగ మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహం నుంచి, కౌవుల దుబాయ్ శేఖర్ ఇంటి వరకు డ్రైనేజీ ఉన్న ఇంతవరకు పట్టించుకున్న పాపాన పోలేదని డీకే మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎండపల్లి పాఠశాలలో పూర్వ విద్యార్థుల సేవా

**టి మీడియా,మార్చి 4,ఎండపల్లి:**పూర్వ విద్యార్థులను తీర్చిద్దిదిన పాఠశాలపై ఉన్న మమకారాన్నిచాటుకుంటూ, ఎండపల్లి మండల కేంద్రంలో ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలపూర్వవిద్యార్థులు విద్యార్థులకు అండగా నిలిచారు.స్మార్ట్ గ్రీన్ మొబిలిటీ లిమిటెడ్ సంస్థలో పనిచేస్తున్న పూర్వ విద్యార్థులు తవుడవేణి పవన్, వరదవెల్లి లక్ష్మణ్,తిప్పర్తి శ్రీరామ్,తోడేటి నవీన్ ల ఆర్థిక సహకారంతో బుధవారం పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్,అరటి పండ్లను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు దాశెట్టి రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.."ఈ పాఠశాలలో చదివి, ఉన్నత స్థితికి చేరుకున్న విద్యార్థులు తమ మూలాలనుమర్చిపోకుండా పాఠశాల అభివృద్ధికి, చిన్నారుల సంక్షేమానికి తోడ్పడటంఅభినందనీయం అని వారి సేవా స్ఫూర్తి నేటి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుంది,అని కొనియాడారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలుకొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నాగం రమేష్,మొగురం శ్రీధర్,పర్శ రాజశేఖర్, సుబ్బని తిరుపతి,రాజోజి శ్రీదేవి,పుష్పలత,ఆఫీస్ సబార్డినేట్ గణేష్ పాల్గొన్నారు.తమకు అవసరమైన వస్తువులను అందజేసిన దాతలకు విద్యార్థులు చిరునవ్వుతో కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియపరిచారు.





## నూతన పాలకవర్గానికి సన్మానం చేసిన వాల్మీకి సంఘం

**టీ మీడియా,మార్చి 4 ,పెబ్బేరు:** పెబ్బేరు పట్టణంలోని వాల్మీకి మహర్షి సంఘం సభ్యులు నూతన మున్సిపాలిటీ పాలకవర్గానికి వాల్మికి సంఘం భవనంలో బుధవారం మున్సిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్రా ఎల్లరెడ్డి కి వార్డు కౌన్సిలర్లు ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ హరి శంకర్ నాయుడు దాసరి జమ్ములమ్మ తాటి కొండ క్రిష్ణ పి శివ సాయి సౌజన్య దిలీప్ రెడ్డి కు సన్మానం చేయడం జరిగింది సంగ సభ్యులైన మునీశ్వర్ నాయుడు ఎం కె మూర్తి మాట్లాడుతూ గతంలో పెబ్బేరు సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వాల్మికి భవన నిర్మాణానికి స్థలం కేటాయించారని గుర్తు చేశారు అలాగే భవన నిర్మాణానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహకారంతో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ చొరవతో ఎస్ డి ఎఫ్ నిధులు నుండి 8లక్షల రూపాయలు ఇప్పించడం జరిగిందని గుర్తు చేశారు అలాగే పెబ్బేరు పట్టణంలో వాల్మికి విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని పాలక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఎల్లారెడ్డి భానుప్రకాష్ రెడ్డి సాయినాథ్ తిమ్మాపురం నారాయణ మాజీ కౌన్సిలర్ సత్యం శ్రీనాథ్రామకోటి బిటి శివ కుమారస్వామి నాయుడు క్రాంతి కుమార్ నాయుడు నాగరాజు డిసియం శివనారాయణ సత్యనారాయణ వెంకటేష్ అంజి రవివెంకటయ్య లక్ష్మణ్ పవన్ అశోక్ కీర్తి అభిలాష్ ప్రఫుల్ తదితరులు పాల్గొన్నారు




## ప్రజలే తగిన సమాధానం చెప్తారు

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**టీ మీడియా, మార్చి 4, రామకృష్ణాపూర్:**క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికల సమయంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ జైల్ నుండి బుధవారం విడుదలై జిల్లాకు చేరుకొని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల తీర్పును తుంగలో తొక్కుతూ అధికార అహంకారంతో మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యవహరిస్తున్నారని, క్యాతనపల్లి లో 22 వార్డులు ఉన్న అందులో సిపిఐ--బిఆర్ఎస్ కూటమితో 14 స్థానాల్లో విజయం సాధించారు. ప్రజల ఓట్లతో గెలిచిన అభ్యర్థులను ప్రలోభాలకు గురిచేయడం, లొంగకపోతే బెదిరింపులకు దిగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకర సంకేతమని అన్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు తాగి వచ్చి టిఆర్ఎస్ మహిళ కౌన్సిలర్లను ఎక్కడబడితే అక్కడ ముట్టుకున్నారని మండిపడ్డారు.మున్సిపల్ పీఠాన్ని అక్రమ మార్గాల్లో దక్కించుకోవాలనే ఉద్దేశంతోనే సిపిఐ,బిఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేసి జైలుకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారం శాశ్వతం కాదని, ప్రజలను నిర్లక్ష్యం చేస్తే ప్రజలే తగిన తీర్పు ఇస్తారని చెప్పారు. స్థానిక సంస్థల్లో ప్రజల నిర్ణయాన్ని గౌరవించడం రాజకీయ పార్టీల బాధ్యత అని, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే చర్యలను సహించబోమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కలవేని శంకర్, వాసిరెడ్డి సీతారామయ్య, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బిఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రేటు ఢమాల్

- రోజురోజుకు పడిపోతున్న ధరలు

**టీ మీడియా ,మార్చి 4, అనంతపురం :** రోజురోజుకీ తగ్గుతున్న మిరప ధరలతో అనంతపురం జిల్లా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇరవై రోజుల క్రితం ఉన్న ధరలు ప్రస్తుతం పడిపోవటంతో కనీసం పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదని చెబుతున్నారు. మద్దతు ధర కల్పించాలని కోరుతున్నారు.
అమ్మబోతే అడవి, కొనబోతే కొరివిలా తయారైంది మిర్చి ధరల పరిస్థితి. అనంతపురం జిల్లాలో మిర్చి రైతులు నానాపాట్లు పడుతున్నారు. రెండు వారాలుగా మిరప కోతలు పెట్టిన వారంతా ఏరోజుకారోజు పడిపోతున్న ధరలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులు మిరపను రాసులుగా పోసి కొనేవారి కోసం ఎదురుచూస్తున్నారు. పంట సాగుకోసం తెచ్చిన అప్పుకు వడ్డీలు పెరిగిపోతుండటంతో దళారులకే అయినకాడికి అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మిరప విక్రయాలకు మార్కెట్ సౌకర్యం లేకపోవడం కూడా అన్నదాతలకు సమస్యగా మారింది. మిరప రైతులంతా కర్ణాటకలోని బ్యాడిగ, హుబ్లీ మార్కెట్లకు తరలించి విక్రయాలు చేసుకోవాల్సివస్తోంది. కష్టపడి అక్కడకు పంట తీసుకెళ్లినా దళారులు దోచుకుంటున్నారని రైతులు వాపోతున్నారు.

### వేధిస్తున్న విల్టు సమస్య



ఈసారి మిరప సాగు కాలంలో రైతులకు అనేక సమస్యలు ఎదురయ్యాయి. కొన్నేళ్లుగా మిరప పంటను వేధిస్తున్న విల్టు సమస్య ఈసారి విజృంభించింది. పిందె, పూత దశలోనే తోటలన్నీ ఎండిపోయిన పరిస్థితి. పంటను కాపాడుకోవడానికి రైతులు అనేక ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో అనేకసార్లు పంటకు మందులు పిచికారీ చేయడంతో పెట్టుబడి ఖర్చులు పెరిగాయి.కోత ఖర్చులు కూడా రానంతగా మిరప ధరలు నేలకు పడిపోయాయని మహిళా రైతులు చెబుతున్నారు. దక్కిన కొద్దిపంటకైనా గిట్టుబాటు ధర రాకుంటే తమ పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా పదివేల హెక్టార్లలో మిరప సాగవుతోంది. ఏటా 70 వేల మెట్రిక్ టన్నుల మేర మిరప దిగుబడులు వస్తున్నా పంట విక్రయాలకు తగిన మార్కెట్ సదుపాయం లేకపోవడం పెద్ద సమస్యగా ఉంది.

### పైపైకి ఎగబాకిన మిర్చి ధరలు

రెండేళ్లుగా మిర్చి ధరలు నేలచూపులు చూడడంతో రైతులు తీవ్రంగా నష్టయపోయిన విషయం తెలిసిందే. అయితే గత ఏడాది డిసెంబరు నుంచి మిర్చి ధరలు పైపైకి ఎగబాకాయి. కర్ణాటకలోని బ్యాడిగ అంతర్జాతీయ మార్కెట్లో డబ్బి రకం గరిష్ఠ ధర పలికింది. ఏకంగా క్వింటాలు ధర రూ.71,199 అమ్ముడుపోయింది. బ్యాడిగ కడ్డీ రకం రూ.54 వేలు పలికింది. బ్యాడిగ రకాల్లో నాణ్యతను బట్టి సగటున రూ.55 వేల నుంచి రూ.65 వేలకు వరకు ధర పలకడంతో రైతులు పొందారు.విత్తన రకాలైన తేజ, 5531, 2043, 273 ధరలు గత ఏడాది క్వింటాలు రూ.11 వేల లోపు ఉండేది. ఈసారి రూ.16 వేల నుంచి రూ.22 వేల వరకు అధిక ధర పలికింది. నాణ్యతను బట్టి ఒక్కో రకం రూ.7 వేల నుంచి రూ.8 వేల వరకు పెరిగింది. అప్పుడు మార్కెట్లో డిమాండ్ ఉండటంతో రైతులు తీసుకు వచ్చిన పంటను వ్యాపారులు వెంటనే కొనుగోలు చేశారు. ప్రకృతి వైపరిత్యాల కారణంగా మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలతో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల్లో మిరప దిగుబడి తగ్గింది. కర్ణాటకలోను కూడా ఆశించిన స్థాయిలో సాగవ్వలేదు. ఫలితంగా మిరపకు గత కొన్ని రోజులుగా అనూహ్యంగా డిమాండ్ ఏర్పడింది.కానీ ప్రస్తుతం ఇరవై రోజుల క్రితం ఉన్న ధరలు రోజురోజుకు పడిపోతున్నాయి. కనీసం పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదని రైతులు వాపోతున్నారు. మద్దతు ధర కల్పించాలని కోరుతున్నారు.

# చెలరేగిన మంటలు

- 33 ఫర్నీచర్ షాపులు దగ్ధం



**టీ మీడియా ,మార్చి 4, హైదరాబాద్ :** హైదరాబాద్ బాచుపల్లిలో మంగళవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నిజాంపేట్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ నుంచి చెలరేగిన ఓ నిప్పు రవ్వ దాదాపు 30కి పైగా కుటుంబాల భవిష్యత్తును బుగ్గిపాలు చేసింది. స్థానికుల కథనం ప్రకారం మొదటగా ట్రాన్స్‌ఫార్మర్ నుంచి నిప్పు రవ్వ ఏర్పండి అది క్రమంగా మంటగా మారి దగ్గరలోని ఫర్నీచర్ షాప్‌కు అంటుకుంది. అనంతరం పక్కనే ఉన్న మరిన్ని దుకాణాలకు వేగంగా వ్యాపించింది.

### 33 ఫర్నీచర్ దుకాణాలకు తీవ్ర నష్టం

సోఫాలు మండే స్వభావం ఉన్న వస్తువులకు మంటలు అంటుకుని ఇంకా ఎక్కువగా చేలరేగింది. ఈ ప్రమాదం కారణంగా ఏకంగా 33 ఫర్నీచర్ దుకాణాలు కాలిబూడిదయ్యాయి. ఆ ప్రాంతంలో మొత్తం 43 తాత్కాలిక దుకాణాలు ఉన్నట్లు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో పలు ద్విచక్రవాహనాలు, సామగ్రి, డబ్బు, బంగారు ఆభరణాలు అగ్నికి ఆహుతి అయ్యాయి.ఈ అగ్నిప్రమాదంలో ఫర్నీచర్ షాప్స్ కాలిపోయాయి. రోడ్డు పక్కన ఫర్నీచర్ దుకాణాలు పెట్టుకుని తయారు చేస్తుంటారు. షెడ్డు వేసుకుని ఫర్నీచర్ వ్యాపారం చేస్తుంటారు. ప్రమాదం ధాటికి అవి కూడా కూలిపోయాయి. వాటి కింద కూడా కొన్ని మంటలు ఉన్నాయి. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ఎవరికీ గాయాలు కాలేదు. కేవలం ఆస్తి నష్టం జరిగింది. ఈ సమ్మర్‌లో వాళ్లు షాప్స్‌కు మధ్యన కొంత గ్యాప్ మెయింటెన్ చేయాలి. అగ్నిమాపక సాధనాలు కూడా పెట్టుకోవాలి " -శ్రీనివాస్, కూకట్‌పల్లి ఏడీఎఫ్‌వో

### మంటల్లో షాపులను చూసి బోరున విలపించిన నిర్వాహకులు

ఒక్కో ఫర్నీచర్ షాప్‌లో సుమారు రూ.30 లక్షల విలువైన సామగ్రి ఉంటుందని దుకాణాల నిర్వాహకులు చెబుతున్నారు. సోఫాలు, బెడ్లు, కుర్చీలు, కిటికీలు, తలుపులు, ఇతర కలప వస్తువులు కూడా బాడిదయ్యాయి. కళ్ల ముందే కాలిపోతున్న విలువైన ఆస్తులను కాపాడుకోలేక నిర్వాహకులు బోరున విలపించిన తీరు చూసిన వారిని కంటతడి పెట్టిస్తుంది. మంగళవారం రాత్రి పదిన్నర తర్వాత ఈ ప్రమాదం అకస్మాత్తుగా సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని ఆరు ఫైరింజన్లతో మంటలు అదుపు చేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోడవంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.
స్టార్టింగ్ షాప్ నుంచి మూడో షాప్ దగ్గర కరెంట్ స్తంభం ఉంది. అక్కడి నుంచి నిప్పు రవ్వ పడినట్లు తెలిసింది. నా భార్య చెప్పింది. క్షణాల్లోనే మంటలు మొత్తం వేగంగా వ్యాపించాయి. మొత్తం కాలిపోతుంటే నా భార్య ఏడుస్తూ బయటకు పరుగెత్తింది. మొత్తం 43 షాపుల్లో 33 పూర్తిగా కాలిపోయాయి. వాటిలో ఒక్కో దాంట్లో రూ.30 లక్షల విలువైన సామాగ్రి ఉంటుంది. కొన్ని షాపుల్లో ఇంకా ఎక్కువగా కూడా ఉండే అవకాశం ఉంది" -దుకాణదారుడు
మాకున్నది ఒకటే షాపు. తగలబడిపోతుందని కట్టుబట్టలతో బయటికి వచ్చాం. అన్నీ షాపుల్లో ఎన్ని కాలిపోయాయో ఏమో తెలియదు. కరెంటు వల్లే ఈ ప్రమాదం జరిగింది" -స్థానికురాలు

## అంగరంగ వైభవంగా
# శ్రీ రంగనాథ స్వామి రథోత్సవం

**టీ మీడియా, మార్చి 4, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి ఆలయంతో పాటు, రహదారులు వసతి గృహాలు, రంగసముద్రాన్ని అభివృద్ధి పరిచి బోటింగ్ ఏర్పాటు చేసేందుకు, రంగసముద్ర నుంచి వచ్చే వరద వలన పంట కాలువలు కోసుకుపోకుండా ఉండేందుకు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం బుధవారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , వనపర్తి రాజవంశీయులు రాజా కృష్ణదేవరావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయంలో నుంచి పల్లకిలో ఊరేగింపుగా రథం వద్దకు చేర్చారు.అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి రథాన్ని లాగారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరంగాపురం గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎంతో చరిత్ర కలిగిన ఈ ప్రాంతాన్ని రూ 5 కోట్లతో టూరిజం హబ్బుగా మార్చనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.రూ. 2 కోట్ల రూపాయలతో ఆలయానికి సంబంధించిన ప్రధాన రహదారిని బాగు చేయనున్నట్లు ఆయన తెలిపారు.1 కోటి 50 లక్షల రూపాయలతో అతిథి గృహాలను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు.రూ. 24 కోట్ల రూపాయలతో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో శ్రీ రంగనాయక సముద్ర వెనకాల ఉన్న పంట పొలాలలోని కాలువలను బలోపేతం చేసేందుకు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దిలేటి వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైట్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, శ్రీరంగపురం మండల నాయకులు శ్రీహరి రాజు, పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## ప్రజా పాలన కాదు..
# ప్రజా విద్రోహ పాలన

### నందిమల్ల అశోక్ జిల్లా మీడియా కన్వీనర్

**టీ మీడియా, మార్చి 4, వనపర్తి బ్యూరో :** ప్రగతి ప్రణాళిక కాదు పంచుకోవడం, దోచుకోవడం అస్మదీయులకు పంచి పెట్టడం.మహిళలకు 2500, తులం బంగారం,4000 ఆసరా పింఛన్లు ఎక్కడ అని అధికారులను, నాయకులను నిలదీయాలి. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో రేవంత్ రెడ్డికి ప్రజా ఆగ్రహం తప్పదు అని నందిమల్ల.అశోక్ వనపర్తి జిల్లా మీడియా కన్వీనర్ అరోపించారు.ప్రభుత్వం మార్చి 6నుండి జూన్ 12వరకు నిర్వహించబోయే ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అభాసుపాలు కావడం తప్పదని బి. ఆర్. ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్ అన్నారు.
పరిపాలన చేతకాక,ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమై రేవంత్ రెడ్డి రోజుకో నాటకాని తెరపైకి తెస్తున్నారని నందిమల్ల.అశోక్ తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలలో పెల్లుబికిన అసంతృప్తి, ఆగ్రహాని పక్కదోవ పట్టించడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట కాలయాపనకు సిద్ధపడుతున్నారని 420హామీలు,ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలం కావడమే కాక కె.సి.ఆర్ అందించిన సంక్షేమ పథకాలు కె.సి.ఆర్ కిట్టు,కంటి వెలుగు,రైతు బంధు,రైతు బీమా,రైతు రుణ మాఫీ,24గంటల ఉచిత విద్యుత్,విద్యార్థులకు విద్యా బరోసా ఎగ్గొట్టిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని అశోక్ దుయ్యబట్టారు. ప్రజా పాలన పేరిట గ్రామాలకు పట్టణాలకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇచ్చిన హామీలు నెరవేర్చి మా దగ్గరకు రావాలని నిలదీయాలని అశోక్ పిలుపునిచ్చారు. రైతులకు యూరియా పంపిణీ చేయడం చేతకాని ప్రభుత్వం, సకాలంలో రైతు భరోసా ఇవ్వలేని ప్రభుత్వం, గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలు నివారించలేని ప్రభుత్వం. 2లక్షల ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వం.వృద్ధులను,దివ్యాంగులకు ఆసరా పింఛన్లు ఇవ్వలేని ప్రభుత్వం, మహిళలకు 2500 ఇవ్వలేని ప్రభుత్వం,కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇవ్వలేని ప్రభుత్వం, బాలింతలకు కె.సి.ఆర్ కిట్టు ఇవ్వలేని ప్రభుత్వం, వృద్ధులకు కంటి వెలుగు పథకం ఇవ్వలేని ప్రభుత్వం సంక్షేమం పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రగతి ప్రణాళిక సిద్ధం చేసిందని అశోక్ తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశములో యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి,మైనారిటీ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్,సీనియర్ నాయకులు వెంకట్ సాగర్,సయ్యద్.జమీల్,మంద. రాము,విజయ్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.


## ముఖ్య సమాచారం

**టి మీడియా (తెలుగు డిజిటల్..ఛాలెంజ్)**

టి మీడియా (తెలుగు డిజిటల్ ) అనుమతులు కుటుంబ సభ్యులు(రిపోర్టర్స్ తోసహా) వివరాలు /హోదా /ఫోన్ నంబర్ తో సహా. ఈ పేపర్ క్రింద ప్రతీ రోజు పేపర్ తో పాటు కన పడే విదంగా.ఆన్లైన్ లోపెట్టటం ప్రారంభం అయింది.

**ఈ పని ఎ మీడియా**

సంస్థ /ఇతర కార్పొరేట్ సంస్థ లు వారు చెయ్యరు./చెయ్యలేదు.

టి మీడియా గురించి చులకన మాట్లాడే వారికీ ఇదే మా ఛాలెంజ్..మీ మీడియా ఏంటీ..? మీ రు ఏంటి అనే ప్రతీ ఒక్కరిని..టి మీడియా ఈ పేపర్ గూగుల్ లో ఓపెన్ చెసి చూసు కొండి .

-యూట్యూబ్ /ఇనిస్ట /వెబ్ సైట్ లో కూడా పై వివరాలు పెట్టటం జరుగుతుంది.

www.tmedia.net.in